సాక్షి పశ్చిమగోదావరి

ఆదివారం । 1 । జనవరి । 2023



ఏలూరులో అమ్మకానికి సిద్ధంగా డ్రైఫ్రూట్ గిఫ్ట్ ప్యాకెట్లు



ఆనందం వెల్లి'విరి'సేలా..



ఏలూరు ఫైర్‌స్టేషన్ సెంటర్‌లో యువకుల వేడుకలు

నవ వసంతం.. కావాలి మన సొంతం

సంబరాలు మిన్నంటే వేళ.. నింగి, నేల కాంతుల హేల..
మదినిండా మధుర స్మృతులతో 2022కు వీడ్కోలు.. కోటి ఆశలతో కొత్త వత్సరానికి స్వగతాలు.. ఉప్పొంగిన ఉత్సాహంతో హ్యాపీ న్యూ ఇయర్ అంటూ..
అన్నీ మంచి శకునములే అనుకుంటున్న జిల్లా ప్రజలు.. గోదారమ్మకు మణిహారంలా పోలవరం ప్రాజెక్టు, నరసాపురం తీరంలో అభివృద్ధి పనులకు 2023 మైలురాయిగా నిలుస్తోందనే ఆకాంక్షలతో నవ వసంతం.. కావాలి మన సొంతం అంటూ 'పశ్చిమ'వాసులు వేడుకలు జరుపుకుంటున్నారు.

హ్యాపీ న్యూ ఇయర్

- జిల్లా అభివృద్ధిపై గంపెడాశలు
- 2022కు ఘన వీడ్కోలు
- కోటి ఆశలతో 2023కు ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆశలు, ఆశయాలను నిజం చేస్తూ తమను విజయపథాన నిలుపుతుందనే ఆకాంక్షలతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాప్రజలు నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతున్నారు. 2022కు గుడ్‌బై చెబుతూ.. 2023ను ఘనంగా ఆహ్వానించారు. శనివారం అర్ధరాత్రి వరకూ మహిళలు తమ ముంగిళ్లలో రంగవల్లులను తీర్చిదిద్దగా.. యువతీ, యువకులు స్నేహితులు, బంధువులతో కలిసి కేకులు కట్ చేసి, బాణసంచా కాల్చి, ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకుని సంబరాలు జరుపుకున్నారు. నగర, పట్టణ ప్రాంతాల్లో సాయంత్రం వేళ రహదారులు కిటకిటలాడగా.. పండ్లు, పూలు, బ్యాకరీల వద్ద రద్దీ కనిపించింది. పూల దండలు, బొకేలు, కేకులు, డ్రైఫ్రూట్ ప్యాకెట్లకు డిమాండ్ పెరిగింది. నగర, పట్టణ ప్రాంతాల్లో రెస్టారెంట్లు ప్రత్యేక ఆఫర్లతో వినియోగదారులను ఆకట్టుకున్నాయి.

ప్రాజెక్టులు పూర్తయితే అందలం : ఉమ్మడి జిల్లాలో అభివృద్ధికి ఆలవాలంగా నిలిచే ప్రాజెక్టులు కొత్త సంవత్సరంలో పూర్తవుతాయని ప్రజలు భావిస్తున్నారు. గోదావరికి వడ్డాణంగా, రాష్ట్రానికి జీవనాడిగా నిలిచే పోలవరం భారీ ప్రాజెక్టు పనులు దాదాపు 75 శాతం పూర్తయ్యాయి. కొత్త సంవత్సరంలో నూరుశాతం పనులు పూర్తయి సేవలందించాలని ప్రజల ప్రగాఢ వాంఛ. అలాగే నరసాపురం తీర ప్రాంతంలో ఇటీవల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేసిన రూ.3,300 కోట్ల ప్రాజెక్టుల పనులు కొత్త ఏడాదిలో పరుగులు పెట్టనున్నాయి. వీటిలో ముఖ్యంగా ఆక్వా యూనివర్సిటీ, బియ్యపుతిప్ప ఫిషింగ్ హార్బర్ వంటి భారీ ప్రాజెక్టులు ఈ ప్రాంతాన్ని మరోస్థాయికి తీసుకువెళ్లనున్నాయి అలాగే నరసాపురం ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన నరసాపురం-కోటిపల్లి రైల్వేలైన్ పనులు కూడా జరుగుతుండటంతో 2023లో ఈ కొత్తలైను అందుబాటులోకి వస్తుందనే ఆశ ప్రజల్లో వ్యక్తమవుతోంది. మొత్తంగా నూతన సంవత్సరం తమ జీవితాల్లో వెలుగులు నింపాలని ప్రజలంతా ఆకాంక్షిస్తున్నారు.

న్యూస్‌రీల్

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



భీమవరంలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ మోషేనురాజు

సాక్షి, భీమవరం: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) 2023 డైరీ, క్యాలెండర్‌ను శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజు శనివారం భీమవరంలో ఆవిష్కరించారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కుమార్, శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు **పేతురు, ఏసేబు,** విజయకుమార్, ఈస్టర్‌బా**బు పాల్గొన్నారు.**

సమష్టి కృషితో అభివృద్ధి పథం



పి.ప్రశాంతి, కలెక్టర్

భీమవరం(ప్రకాశం చౌక్): సమష్టి కృషితో జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని, కొత్త సంవత్సరంలో నూతన ఆశయాలతో ముందుకు సాగాలని కలెక్టర్ పి.ప్రశాంతి ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధు**లు, అధికారులు,** ఉద్యోగులు, సిబ్బంది, పాత్రి**కేయులకు ఆమె** శనివారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధితులకు సత్వర న్యాయం



జి.పాలరాజు, ఏలూరు రేంజ్ డీఐజీ

ఏలూరు టౌన్: పోలీసులు సామాజిక అంశాలపై అవగాహనతో ప్రజల శాంతియుతమైన జీవనానికి రక్షణగా నిలుస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించాలని ఏలూరు రేంజ్ డీఐజీ జి.పాలరాజు అన్నారు. ఏలూరు రేంజ్ పరిధిలోని ప్రజలకు, పోలీస్ అధికారులు, సిబ్బందికి శనివారం ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రేంజ్ పరిధిలోని అన్ని జిల్లాల్లో పోలీసు యంత్రాంగం ప్రజలకు ఉత్తమ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నారు. 2022లో నేరాలను నిరోధించడంలో సక్సెస్ అయ్యామన్నారు. 2023లో 2 వేల పోక్సో కేసుల్లో నిందితులకు శిక్షణ పడేలా దర్యాప్తు చేయాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రతి డీఎస్పీ, సీఐ తమ పరిధిలో 5 కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని చెప్పారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటూ చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసు అధికారులను హెచ్చరించారు. ఇప్పటికే 40 మంది పోలీస్ అధికారులపై దర్యాప్తు సాగుతోందని, రేంజ్ పరిధిలో 17 మంది సీఐ, ఎస్సైలను అవినీతి ఆరోపణలపై సస్పెండ్ చేశామని వివరించారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అదే స్థాయిలో తమ వంతు కృషి, ప్రోత్సాహం ఉంటుందని డీఐజీ పాలరాజు అన్నారు.

శ్రీనివాసా.. గోవిందా



తొళక్క వాహనంపై ఊరేగింపు

ద్వారకాతిరుమల: ఉభయ దేవేరులతో శ్రీవారు తొళక్క వాహనంపై క్షేత్ర పురవీధుల్లో శనివారం ఊరేగారు. ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి జరిపిన ఈ ఉత్సవం భక్తులకు నేత్రపర్వమైంది. ముందుగా ఆలయంలో శ్రీవారు, అమ్మవార్లు, గోదాదేవి ఉత్సవ మూర్తులను తొళక్క వాహనంపై ఉంచి అర్చకులు విశేషంగా అలంకరించారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, అర్చకులు, పండితుల వేద మంత్రోచ్ఛరణలు, గజ, అశ్వ సేవల నడుమ స్వామివారి గ్రామోత్సవం క్షేత్ర పురవీధుల్లో అట్టహాసంగా జరిగింది. అనంతరం స్థానిక ధనుర్మాస మండపంలో స్వామి, అమ్మవార్లకు అర్చకులు విశేష పూజలు నిర్వహించారు.

కొత్త సంవత్సరం కానుక

- 3,090 రేషన్ కార్డుల మంజూరు
- జనవరి నుంచే రేషన్ పంపిణీ
- లబ్ధిదారుల హర్షం



పాలకోడేరు మండలంలో వాహనం ద్వారా ఇంటికే రేషన్ పంపిణీ (ఫైల్)

సాక్షి, భీమవరం: ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్న రాష్ట్ర ప్రభుత్వం కొత్త సంవత్సరంలో జిల్లావాసులకు తీపికబురు చెప్పింది. జిల్లాలో అర్హులకు 3,090 రేషన్ కార్డులను కొత్తగా మంజూరు చేసి ఈనెల నుంచి రేషన్ సరుకులు అందించేలా ఏర్పాట్లు చేసింది. గతంలో రేషన్‌కార్డు కావాలంటే నాయకులు, అధికారుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. వారి అనుయాయులకే పథకాలు అందేవి. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారింది. రాష్ట్రంలో మూడున్నరేళ్లుగా అర్హతే ప్రధానంగా ప్రభుత్వం సంక్షేమ ఫలాలు అందిస్తోంది. గ్రామ, వార్డు వలంటీర్ల వద్ద దరఖాస్తు చేసుకుంటే ఇంటి వద్దకే రేషన్ కార్డు వచ్చి చేరుతోంది.

సుమారు 5.33 లక్షల కార్డులు

జిల్లాలోని 19 మండలాల్లో సుమారు 5,33,344 రేషన్‌కార్డులు ఉండగా సుమారు 8,222 టన్నుల బియ్యం ప్రతి నెలా లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. నేరుగా ప్రత్యేక వాహనాల ద్వారా ఇంటి వద్దకే రేషన్ అందిస్తున్నారు. అలాగే కార్డుల్లో పిల్లల పేర్లు చేర్చడం వంటి ప్రక్రియను సులభతరం చేయడంతో ప్రజలకు సౌలభ్యంగా ఉంది. అలాగే ఈనెల నుంచి అదనంగా 3,090 కొత్త కార్డులకు సంబంధించి సరుకులు అందించనున్నారు. ఈ మేరకు అదనంగా 46.35 టన్నుల బియ్యాన్ని అధికారులు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 1,011 రేషన్ షాపుల నుంచి 343 ఎండీయూ వాహనాల ద్వారా ప్రతినెలా సరుకులు పంపిణీ చేస్తున్నారు. నూతన సంవత్సరంలో సంక్రాంతి పండగ సందర్భంగా రేషన్ కార్డుదారులకు కిలో కందిపప్పు, అరకిలో పంచదార అందించనున్నారు.

అర్హులకు కార్డులు

జిల్లాలోని 19 మండలాల్లో అర్హత కలిగిన 3,090 కుటుంబాలకు రేషన్‌కార్డులు మంజూరయ్యాయి. వీరికి ఈ నెల నుంచి కొత్తగా నిత్యావసర సరుకులను అందిస్తాం.
– ఎస్.సరోజ, జిల్లా సివిల్ సప్లయిస్ అధికారి, భీమవరం

జగన్‌కు రుణపడి ఉంటాం



కూలి పని చేసుకుని జీవించే మాకు రేషన్ కార్డు మంజూరు చేయడం ఆనందంగా ఉంది. ఇకపై కిలో రూపాయికే బియ్యం పొందే అవకాశం దక్కనుంది. రేషన్‌కార్డు మంజూరు చేసిన సీఎం జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటాం.
– కొల్లాది దుర్గాభవాని, దొంగపిండి

ఎదురుచూపులు ఫలించాయి



కొత్తగా రేషన్‌కార్డు మంజూరైందని తెలియడంతో ఎంతో ఆనందంగా ఉంది. ఇకపై ప్రతి నెలా ఇంటి వద్దే రేషన్ సరుకులు తీసుకోనున్నాం. చాలాకాలంగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్నాం. జగనన్న మా కల నెరవేర్చారు.
– పొలమూరి అనూష, రాయకుదురు

క్రీడాకారులకు పూర్తి సహకారం

డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ



క్రీడాకారులను అభినందిస్తున్న ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ

తాడేపల్లిగూడెం (టీఓసీ): క్రీడాకారులకు అన్ని విధాలుగా సహకరిస్తానని ఉప ముఖ్యమంత్రి, దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పట్టణంలోని యంగ్‌మాన్ అసోసియేషన్ ఫుట్‌బాల్ క్లబ్ విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పట్టణంలోని మంత్రి నివాసం వద్ద శనివారం విద్యార్థులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కొట్టు వారిని అభినందించి రాష్ట్రస్థాయిలో క్రీడాకారులు సత్తాచాటాలని ఆకాంక్షించారు. కోచ్ నాని మాట్లాడుతూ అండర్-17 విభాగం నుంచి ఎం.పవన్‌కుమార్, అండర్-14 విభాగం నుంచి సురేంద్రకుమార్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. మండలం నుంచి 30 మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నామన్నారు. కడప జిల్లా ఎర్రగుంట్లలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో తమ క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

ప్రతి ఇంట్లో సభ్యుడిగా వలంటీర్

పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి



తణుకులో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు అర్బన్: అవినీతిరహితంగా అర్హులందరికీ సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వలంటీర్ వ్యవస్థను రూపొందించారని, ప్రతి ఇంట్లో సభ్యుడిగా వలంటీర్ ఉన్నారని పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు బాలగంగాధర తిలక్ మున్సిపల్ ఆడిటోరియంలో శనివారం జరిగిన తణుకు పట్టణ వార్డు సచివాలయ కన్వీనర్లు, వలంటీర్ల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల కష్టాలు నేరుగా చూసిన సీఎం జగన్ సచివాలయ వ్యవస్థ ద్వారా వలంటీర్లను నియమించి లబ్ధిదారుల ఇంటి గడపలోకే సంక్షేమాన్ని అందించేలా సంకల్పించారన్నారు. వలంటీర్లంతా తమకు అప్పగించిన 50 ఇళ్లలో ఒక కుటుంబసభ్యుడిగా నిలిచిపోయారన్నారు. ప్రజలకు ఏ కష్టమొచ్చినా ముందుగా గుర్తొచ్చే పేరే వలంటీర్ అని స్పష్టం చేశారు. ప్రజలకు మరిన్ని సత్వర సేవలందించాలని కోరారు. సచివాలయాల్లో వలంటీర్లు అందిస్తున్న సేవలు అందరి మన్ననలు పొందుతున్నాయని అన్నారు. వలంటీర్లు, కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, డాక్టర్ దాట్ల సుందరరామరాజు, నూకల కనకదుర్గ, మెహర్ అన్సారీ, సూరంపూడి కామేష్, సుద్దుల పాండు, మారిశెట్టి శివశంకర్, ఇందుగపల్లి బలరామకృష్ణ, సప్పా బలరామకృష్ణ, డీజే అమూల్యారావు, గుబ్బల సూర్యచంద్రరావు, పొట్ల సురేష్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలో 21 అంగన్‌వాడీ కార్యకర్తలు, 4 మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, 78 ఆయా పోస్టులను భర్తీ చేయనున్నట్టు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్ సుజాతారాణి తెలిపారు. ఈనెల 5వ తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామని, ఆయా సీడీపీఓ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించాలని ఆమె సూచించారు.

● ముక్కోటి కాంతులు



ద్వారకాతిరుమల చినవెంకన్న ఆలయం ముక్కోటి కాంతులతో దేదీప్యమానంగా వెలుగొందుతోంది. శ్రీవారి గిరి ప్రదక్షిణ, ఉత్తర ద్వార దర్శనాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసరాలు, రాజగోపురాలు విద్యుద్దీప కాంతులతో శోభిల్లుతున్నాయి. ఆదివారం శ్రీవారి గిరి ప్రదక్షిణ వేడుక జరుగనుండగా సోమవారం వేకువజాము నుంచి చినవెంకన్న ఉత్తర ద్వార దర్శన భాగ్యం భక్తులకు కలగనుంది. అలాగే నేటి సాయంత్రం నుంచి స్వామివారు నిజరూపంలో భక్తులకు దర్శనమిస్తారు. ఈ మేరకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. – ద్వారకాతిరుమల

తక్కువ ఖర్చుతో నాణ్యమైన దిగుబడి సాధించాలి



మాట్లాడుతున్న ఏడీఏ పి.మురళీకృష్ణ

తాడేపల్లిగూడెం రూరల్ : తక్కువ ఖర్చుతో నాణ్యమైన పంట దిగుబడులను రైతులు సాధించేలా వ్యవసాయాధికారులు కృషి చేయాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త రాఘవేంద్రరెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయ ఆవరణలో తణుకు, పెంటపాడు, తాడేపల్లిగూడెం మండలాలకు చెందిన ఆర్‌బీకే ఇన్‌చార్జిలకు గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీస్‌పై ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త రాఘవేంద్రరెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు, సలహాలను రైతులు పాటించేలా ఆర్‌బీకే ఇన్‌చార్జిలు చొరవ చూపి అధిక పెట్టుబడులను నివారించాలన్నారు. పొలంబడి ద్వారా వ్యవసాయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఏడీఏలు పి.మురళీకృష్ణ, రమేష్, ఏఓ ఆర్ఎస్.ప్రసాద్ పాల్గొన్నారు.

రూ.100 కోట్లతో మౌలిక వసతులు

జిల్లా ప్రజా పరిషత్ స్థాయీ సంఘ సమావేశాల్లో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్



సమావేశంలో మాట్లాడుతున్న కవురు శ్రీనివాస్

ఏలూరు(మెట్రో): ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గ్రామ స్థాయిలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టామని జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ చెప్పారు. శనివారం స్థానిక జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అధ్యక్షతన ప్రణాళిక, ఆర్థిక, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సంక్షేమ, సాంఘీక సంక్షేమ స్థాయీ సంఘాల సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ, మండల స్థాయిలో మౌలిక సదుపాయాల కోసం మంజూరు చేసిన రూ. 100 కోట్లతో చేపట్టిన పనులు ప్రణాళికబద్ధంగా జరుగుతున్నాయన్నారు. ఈ పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. గ్రామాల్లో చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సంబంధిత ప్రజాప్రతినిధులకు కచ్చితంగా తెలియజేయాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ నవరత్నాల పథకం కింద అమలు చేసే అన్ని సంక్షేమ ఫలాలు కచ్చితంగా అందుతాయన్నారు. సమావేశంలో ఆయా శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల వివరాలను అందించడంతోపాటు పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు జెడ్పీ చైర్మన్, ఆయా స్థాయీ సంఘాల్లో సభ్యులుగా ఉన్న జెడ్పీటీసీ సభ్యులకు తెలియజేశారు. క్షేత్రస్థాయిలో పలు సమస్యలను ఈ సందర్భంగా స్థాయీ సంఘాల సభ్యులు జెడ్పీ చైర్మన్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై శ్రీనివాస్ స్పందిస్తూ సభ్యులు సమావేశంలో తెలిపిన సమస్యలను అధికారులు త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ షేక్ సాబ్జి, జెడ్పీ వైస్ చైర్మన్లు పోసిన శ్రీలేఖ, పి.విజయబాబు, జెడ్పీ సీఈఓ కె.రవికుమార్, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, స్థాయీ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

కొత్త ఏడాదిలో అందరికి మంచి జరగాలి

కొత్త సంవత్సరం 2023లో ప్రజలందరికీ మంచి జరగాలని, ఆరోగ్యంగా ఉండాలని, ఉమ్మడి జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ ఆకాంక్షించారు. ప్రజలకు, జెడ్పీటీసీ సభ్యులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలిపారు. కొత్త సంవత్సరంలో ప్రజలందరికీ మరింత మెరుగైన సేవలు అందాలని ఆకాంక్షించారు.

సంక్షేమ సవ్వడి



తణుకు అర్బన్ : తణుకు 19వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళకు ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల కలిగిన లబ్ధిని వివరిస్తున్న మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



మొగల్తూరు : శేరేపాలెం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఓ మహిళ సమస్యను వింటున్న చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు

కరాటే క్రీడాకారులను అభినందించిన మంత్రి



తణుకులో కరాటే క్రీడాకారులతో మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు

తణుకు అర్బన్: తణుకే కేఎస్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ క్రీడాకారులను రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అభినందించారు. గత నెల 16 నుంచి 18 వరకు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి బెనారస్ హిందూ యూనివర్శిటీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన 7వ జాతీయ కరాటే పోటీల్లో అకాడమీ విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరచి బంగారు, వెండి పతకాలు సాధించారు. దేశ వ్యాప్తంగా 20 రాష్ట్రాల నుంచి 1600 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో తమ విద్యార్థులు 50 మంది పాల్గొని ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ చాంపియన్‌షిప్ ట్రోఫీని సొంతం చేసుకున్నట్లు కోచ్ కేతా శ్రీనివాస్ తెలిపారు. చిన్నవయస్సుల్లోనే విద్యార్థులను మార్షల్ ఆర్ట్స్‌లో తీర్చిదిద్దిన కోచ్ శ్రీనివాస్‌ను మంత్రి కారుమూరి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, సుద్దుల పాండు, కొత్తపల్లి చరణ్, కారుమంచి యోహాన్, పొట్ల సురేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జ్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఉండి: రాష్ట్రంలో డిప్లమో కోర్సు రెండో ఏడాదిలోకి నేరుగా ప్రవేశించాలనుకునే ఐటీఐ విద్యార్థులు జనవరి 7వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ఐటీఐ జిల్లా కన్వీనర్, ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపల్ వి.శ్రీనివాసరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 విద్యా సంవత్సరంలో డిప్లమో రెండో ఏడాదిలో నేరుగా చేరాలనుకునే ఐటీఐ విద్యార్థులు 60 శాతం మార్కులతో రెండేళ్ల ఐటీఐ కోర్సు ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఎన్నార్పీ అగ్రహారంలోని ప్రభుత్వ ఐటీఐకి నేరుగా వచ్చి వారి పేర్లను రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. బ్రిడ్జ్ కోర్సులో చేరాలనుకునే అభ్యర్థులకు ఫిబ్రవరి 12 నుంచి 14వ తేదీ వరకు ఎంపిక పరీక్ష నిర్వహిస్తారన్నారు. పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరి 9 నుంచి ఫిబ్రవరి 8వ తేదీ వరకు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మాథ్స్ సబ్జెక్టుల్లో ఐటీఐలోనే శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. కనుక ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని శ్రీనివాసరాజు కోరారు.



సండే క్లాసిఫైడ్స్





జ్యోతిష్యాలయం

■ కేరళ దుర్గా భవాని జ్యోతిష్యం పండిత్ వి. కృష్ణ స్వామీ మీ జీవితంలోని ఎలాంటి కఠిన నిఘూఢ గుప్త (స్త్రీ.పు) వశీకరణం ఏ రకమైన సమస్యలకు. కేరళ మాంత్రిక విద్య నుంచీ శాశ్వత పరిష్కారం. 9632533154 [Y-708945]

TOURS & TRAVELS

■ కాకతీయ హాలిడేస్ గంగా పుష్కరాలు గంగోత్రి 7 రోజులు 20 ఏప్రిల్ / గంగా పుష్కరాలు హరిద్వార్ నేపాల్ 12 రోజులు 17 ఏప్రిల్ / గంగా పుష్కరాలు వారణాసి 12 రోజులు14ఏప్రిల్. Ph: 9716179357 [HA-89353]



PLOT FOR SALE

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కు ధరకు భూమి+మొక్కలతో రిజిస్ట్రేషన్ చేస్తున్న ఏకైక సంస్థ. ✆ 79892 93679 [B-723]

■ జంగారెడ్డి గూడెం, త్రివేణి కాలేజి & హైస్కూల్ దగ్గర్లో, ఇండ్ల మధ్య ఓపెన్ ప్లాట్లు, 612 గజాలు అమ్మబడును. ✆ 62812 83808, 81433 64567 [B-786706]

■ 355 Sq.yds East Face Road Open Plot at NGO's Colony, Near Rly. Station Kaikalur, Direct Party. No Brokers. Ph : 98488 06699 [V- 1679]

■ విజయవాడ దగ్గరలో పెనమలూరు, ఈడుపుగల్లు, కంకిపాడు గ్రామాలలో జనచైతన్య, లింగమనేని వెంచర్స్‌లో ప్లాట్స్ మార్కెట్ ధరకి కొనబడును. ఫోన్: 98484 32502 [V-1683]

■ Plot for Sale 308 sq. yds North facing Teachers colony near NH 216A, Tanuku W.G.Dist Ap call : 9347237673 [HA-90352]

రొయ్యల చెరువు అమ్మబడును.

■ నిడమర్రు మండలం, పెదనింద్రకొలను గ్రామంలో, అన్ని వసతులు వున్న 13.5 ఎకరాల రొయ్యల చెరువు అమ్మకం. సంప్ర: 9989999599 [P-1213269]

బిల్డింగ్ అద్దెకు ఇవ్వబడును.

■ ఏలూరు అశోక్ నగర్ మెయిన్ రోడ్డు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కి అనుకోని ఉన్న కమర్షియల్ బిల్డింగ్ గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ హాస్పిటల్‌కు, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9848488055 [P-1169130]

COMMERCIAL SPACE FOR SALE

■ చింతలపూడి- గంటావారివీధిలో 40 అ॥ రోడ్‌కు అనుకొని L బిట్ 2266 గ॥ల్లో పూర్తిస్థాయి షెడ్లు, ఫ్లోరింగ్, 35HP కరెంట్ వసతులు గలది అమ్మకము. సంప్ర॥ 91333 33801, 98664 27200. [C-789496]

HOUSE FOR SALE

■ తణుకు ఇరగవరం రోడ్ కొమరవరం, దినకర స్పిన్నింగ్‌మిల్ ఎదురుగా వాసవీనగర్‌లో 100, 110, 120, 150, 202 చ॥గ॥లలో ఉన్న గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న ఇండివిడ్యువల్ బిల్డింగ్స్ అమ్మకం. ఫోన్: 98855 00118, 98664 38104 [V-1678]

FLAT FOR SALE

■ తణుకు, NHకు దగ్గర్లో సాయిశ్వేత హాస్పిటల్ రోడ్‌లో నల్లా సూర్యనారాయణ లేఅవుట్‌లో, నిర్మాణంలో వున్న 2 BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్స్ అన్ని సౌకర్యాలతో అమ్మబడును ✆ 94921 40007, 81068 66778 [B-757]



■ ప్రముఖ కాలేజీలో పనిచేయుటకు అనుభవం గల PRO కావలెను. జీతం: 30,000 నుండి 40,000 వరకు +ఇన్సెంటివ్స్, అర్హత:ఏదైనా డిగ్రీ. సంప్ర॥ 6280858495 [G-779742]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని ₹3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1203189]

■ ప్రముఖ డిటర్జెంట్ కంపెనీకి ఏరియా వారిగా డిస్ట్రిబ్యూటర్స్ మరియు అనుభవం కలిగిన సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్ర॥ 7729991156, 9848005286 [Y-1052631]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటిదగ్గర ఉంటూ పార్ట్ టైం/ఫుల్ టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776241]

■ గార్మెంట్స్‌షాపులో సేల్స్ గర్ల్స్ (రోజుకి 350/-) సేల్స్ బాయ్స్ (రోజుకి 400/-) కావలెను. ఉచిత వసతి + భోజనం. పవన్ ఫ్యామిలీ ఆఫర్‌మాల్, ద్వారకానగర్, వైజాగ్ -16 ఫోన్: 62811 60029, 94408 02456 [V- 424]

■ శ్రీహర్ష ఓల్డేజ్ హోమ్ YSR సర్కిల్ వద్ద, విజయవాడ, Rmp లు, నర్సులు, ఆయాలు, వంట మనిషి కావలెను. వయసు 20 నుండి 50సం. ఫోన్ : 9652423559 / 7093911010 / 9573000987. [HA-760]

■ Overseas Educational Counselorsfor USA/ UK/ AUS Countries @reputed consultancy in Tirupati .Experience preferred .Salary at par with Market.For info.✆ 95059 02476 [B-3671]

■ అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి పేషెంట్‌కేర్/ ఇంటి/వంటపని చేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 26,000/- వరకు ఇవ్వబడును. కూకట్‌పల్లిలో, Hyd. Ph: 9966568882, 9963489661 [HA-789]

■ Urgent Requirement For A Reputed Company (NUZ CAREER) General Workers, Welders, Plumber, Electrician, Mason, Painters, Packing Hotel / Hospital Cooks, Kitchen Helper's, Cleaners, Waiter's, Delivery Boys, Light & Heavy Drivers, Nurses, Housemaids, Both Male & Female Workers, 10th pass / Fail. Ph : 78010 72347 [V- 6022]



GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్. ✆ 76508 91999 [B-786652]

■ సంప్ర: సెల్: 79977 89771 బంగారం బ్యాంకు లలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్. [B-917]

■ బంగారం బ్యాంకుల్లో, ప్రైవేట్ సంస్థల్లో తనఖాలో ఉన్నవి విడిపించి కొనబడును. వేలంలో ఉన్న బంగారం విడిపించి తక్కువ గడువుతో, తనఖా ఇవ్వబడును. ✆ : 81795 84939 [R-5467]

BUSINESS OFFER

■ ప్రముఖ ట్రేడింగ్ కంపెనీలో తక్కువ ఇన్వెస్ట్ చేసి డైలీ ఆదాయం పొందండి. సంప్ర: 6300982038 [H-787416]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించ చాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.













క్లుప్తంగా

నేటి నుంచి పుంతలో ముసలమ్మ తల్లి ఉత్సవాలు

తాడేపల్లిగూడెం (టీటీసీ): పట్టణంలోని సీతా రాంపేట, కొబ్బరితోటలో వేంచేసియున్న పుంతల ముసలమ్మ తల్లి 40వ వార్షిక మహోత్సవం కార్యక్రమాలు యువఫ్రెండ్స్ సర్కిల్ గౌరవాధ్యక్షుడు రాజా త్రినాథ్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరుగుతాయని శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులు వెల్లడించారు. జనవరి 1న అమ్మవారికి విశేష పూజలు, లలిత సహస్ర పారాయణం, 2వ తేదీన చండి శాంతి హోమం, 3వ తేదీన సహస్ర జ్యోతిర్లింగార్చన, 4వ తేదీన శ్రీనివాస కల్యాణం, 5వ తేదీన రథోత్సవం, 10వ తేదీన అఖండ అన్నసమారాధన ఉంటుందని వెల్లడించారు.

పాలిటెక్నిక్ కళాశాలలో ల్యాండ్ సర్వేయింగ్ కోర్సు ప్రారంభం

పెంటపాడు: పెంటపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర సాంకేతిక విద్యామండలి ఆదేశాల ప్రకారం ల్యాండ్ సర్వేయింగ్ సర్టిఫికెట్ల కోర్సు ప్రారంభించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డి. ఫణీంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. పదోతరగతి పాసైన విద్యార్థులు ఈ కోర్సులో చేరవచ్చన్నారు. ఈ కోర్సులో చేరే విద్యార్థులు నేరుగా పెంటపాడు పాలిటెక్నిక్ కళాశాలలో సంప్రదించాలన్నారు.

సీఎం ఆశయాలు నెరవేరుద్దాం

- గ్రామ వలంటీర్లు, కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలి
- రాష్ట్ర మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు



అత్తిలిలో వలంటీర్ల సమన్వయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

తణుకు టౌన్: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయాలను నెరవేర్చేందుకు గ్రామ వలంటీర్లు, కన్వీనర్లు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. శనివారం సాయంత్రం తణుకు రూరల్ మండలం వేల్పూరు గ్రామంలోని పీబీఆర్ గ్రౌండ్‌లో నిర్వహించిన గ్రామ వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు, సచివాలయ సిబ్బందితో నిర్వహించిన సమన్వయ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు పోలేపల్లి వెంకట ప్రసాద్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు మేక వన్నె పులి వంటి వాడని, శవ రాజకీయాలకు పాల్పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లినప్పుడల్లా ప్రధాన మంత్రికి రాష్ట్రానికి ప్రత్యేక హోదా కావాలనే డిమాండ్ చేస్తూ వినతి పత్రాలను అందజేస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రుద్రా ధనరాజు, జెడ్పీటీసీ సభ్యురాలు ముళ్లపూడి అన్నపూర్ణాదేవి, వైస్ ఎంపీపీ ఐశెట్టి శేషుకుమారి, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి బోడపాటి వీర్రాజు, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు చినిమిల్లి వెంకట్రాయుడు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనంద్‌కుమార్, నియోజకవర్గ ఎస్సీ కన్వీనర్ పొట్ల సురేష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వీరమళ్ల ఫణీంద్ర, మండల యూత్ అధ్యక్షుడు మణికంఠ, ఎస్సీ సెల్ నాయకుడు చీకటిపల్లి మంగరాజు, సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న, ఎంపీటీసీ సభ్యు లు, సర్పంచ్‌లు, సొసైటీ అధ్యక్షులు, వైఎస్సార్‌సీపీ పార్టీ వివిధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

వలంటీర్లే గ్రామ రథసారథులు

అత్తిలి: గ్రామ వలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారులశాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు చెప్పారు. శనివారం అత్తిలి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో వలంటీర్‌లు, సచివాలయ కన్వీనర్ల సమన్వయ సమావేశం వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కారుమూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ సీఎం మానసపుత్రిక అయిన వలంటీర్ వ్యవస్థ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వ్యవహరిస్తోందని, మీరంతా నిజాయితీగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ సమావేశంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెలగల అమ్మిరెడ్డి, సర్పంచ్ గంటావిజేతనాగరాజు, ఉపసర్పంచ్ మద్దాల శ్రీనివాస్, మండల బీసీసెల్ అధ్యక్షుడు రంభ సూరిబాబు, ఎస్సీసెల్ అధ్యక్షుడు కోరుకొల్లు వెంకట్రావు, సర్పంచ్‌లఛాంబర్ మండల అధ్యక్షుడు శింగంశెట్టి శ్రీనివాస్, మహిళా విభాగం అధ్యక్షురాలు కాకర్ల విశాలాక్షి, ఎంపీడీవో వీవీవీఎస్ రామారావు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పేదల కుటుంబాల్లో సంక్షేమ వెలుగులు

- రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి
- 19వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం



19వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న మంత్రి కారుమూరి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండుతున్నాయని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు 19వ వార్డులో శనివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కులం, మతం, పార్టీ వర్గ విభేదం లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. ఏ ఒక్కరూ కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా వలంటీర్ల ద్వారా ఇంటి గడపలోకే సంక్షేమ ఫలాలు అందుతుండడం సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం విషయంలో డబ్బులు దుబారా చేస్తున్నారని విమర్శిస్తున్న ప్రతిపక్షనేత చంద్రబాబునాయుడు ఇప్పుడు మరల రూటు మార్చి మేము కూడా సంక్షేమాన్ని కొనసాగిస్తామని చెబుతుండడం హాస్యాస్పదమన్నారు. టీడీపీ మాజీ కౌన్సిలర్లకు సైతం సుమారుగా ఒక్కొక్కరికి రూ. 3 లక్షలకు పైగా సంక్షేమం అందజేశామని గర్వంగా చెప్పగలుగుతున్నామని అన్నారు. ముఖ్యంగా పేదోడి సొంతింటి కల సాకారం చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇన్‌చార్జ్ కమిషనర్ ఎస్.నాగేశ్వరరావు, డీఈఈ కొవ్వూరి ఈశ్వరరెడ్డి, ఏఈ రామకిషోర్, ఏఎంసీ మాజీ చైర్మన్ చిట్టూరి శ్రీవెంకట సుబ్బారావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, న్యాయవాది బలిజేపల్లి రవిశంకర్, నాయకులు వడ్లూరి సీతారాం, కొమ్మోజు రామకృష్ణ, షేక్ బాజీ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి ఆభరణాల ఊరేగింపు



అత్తిలిలో అయ్యప్పస్వామి ఆభరణాల పెట్టెను ఊరేగిస్తున్న అయ్యప్ప భక్తులు

అత్తిలి: స్థానిక శివాలయం వద్ద గల అయ్యప్పదీక్షా మందిరంలో వేంచేసియున్న స్వామివారి ఆభరణాలు ఊరేగింపు ఉత్సవం శనివారం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం స్వామివారికి అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్పస్వామివారి ఆభరణాలను మేళతాళాలతో ఊరేగించారు. స్వామివారి ఆభరణాల పెట్టెను అయ్యప్ప భక్తులు తలపై పెట్టుకుని, నృత్యాలు చేస్తూ గ్రామంలో ఊరేగారు. గురుస్వామి ఇంటి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్పమాలధారణ భక్తులు పాల్గొన్నారు.

విద్యారంగ అభివృద్ధే ధ్యేయం



కంతేరులో ట్యాబ్‌లను అందజేస్తున్న సర్పంచ్ ఆదిలక్ష్మి, నాయకులు

ఇరగవరం : విద్యారంగ అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని, విద్యార్థులు పట్టుదలతో చదవి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సర్పంచ్ గుడిమెట్ల ఆదిలక్ష్మి అన్నారు. కంతేరులోని జిల్లా పరిషత్‌హైస్కూల్లోని విద్యార్థులకు సర్పంచ్ చేతుల మీదుగా ట్యాబ్‌లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ట్యాబ్‌లను విద్యార్థులు సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి, విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు కొప్పిశెట్టి దుర్గాప్రసాద్, ఎంపీటీసీ గుడిమెట్ల దుర్గ, నాయకులు గుడిమెట్ల సత్యనారాయణరెడ్డి, గుడిమెట్ల వీర్రెడ్డి, ఉప సర్పంచ్ కడలి త్రిమూర్తులు, వెలగల సత్యనారాయణరెడ్డి, వెలగల పట్టాభిరామిరెడ్డి, కర్రి కుమార్ రెడ్డి, కోటి మణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.ఏడుకొండలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి కోసం ప్రత్యేక నిధులు

- ప్రతి మండలానికి 300 నుంచి 500 మందికి కొత్త పెన్షన్లు
- కొత్త ఏడాది నుంచి రూ.250 పెంచి పెన్షన్ పంపిణీ
- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో చైర్మన్ కవురు శ్రీనివాస్



మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

ఏలూరు (మెట్రో): జిల్లాలో తాగునీటికి సమస్య నివారణకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ కవురు శ్రీనివాస్ చెప్పారు. స్థానిక జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో శనివారం జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ ప్రాంతంలోనైనా తాగునీటి సమస్య గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే, సమస్య పరిష్కారానికి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తానన్నారు. మండల ప్రజాప్రతినిధులు తమ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను తనకు తెలియజేస్తే వెంటనే పనులు మంజూరు చేస్తానన్నారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి ప్రభుత్వం చేపట్టిన పనులు దేశంలోని వివిధ రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని, తెలంగాణకు చెందిన అధికారులు, ప్రజాప్రనిధుల బృందం జిల్లాలో మనబడి నాడు-నేడు, అమ్మఒడి, జగనన్న గోరుముద్ద వంటి కార్యక్రమాల అమలు పరిశీలించి, వారి రాష్ట్రంలో కూడా అమలు చేస్తామని తెలియజేశారన్నారు. జల్ జీవన్ మిషన్ ద్వారా జిల్లాలోని ప్రతి ఇంటికి తాగునీటి సదుపాయం కల్పిస్తామన్నారు. జెడ్పీటీసీ తెలిపిన సమస్యకు స్పందిస్తూ మండల స్థాయిలో జరిగే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల సమాచారాన్ని స్థానిక ఎంపీపీ, జెడ్పీటీసీ, సర్పంచ్‌లకు తప్పనిసరిగా తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో పెంచిన పెన్షన్లను జనవరి 1వ తేదీ నుంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వరసగా మూడో సంవత్సరం రూ.250 పెంచి రూ.2,750లను 2023 జనవరి 1వ తేదీ నుంచి లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో అర్హులైన ఏ ఒక్కరికీ పెన్షన్ తొలగించేది లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందిస్తామన్నారు. జిల్లాలో ప్రతి మండలంలో 300 నుంచి 500 మంది వరకు కొత్తగా పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఆరు నెలలకోసారి పెన్షన్ లబ్ధిదారుల సర్వే జరుగుతుందని, సర్వేలో ప్రభుత్వ నిబంధనల ననుసరించి ప్రభుత్వ ఉద్యోగం పొందిన, ఫోర్ వీలర్ కలిగినా, వెయ్యి చదరపు గజాల ఇళ్ల స్థలం కలిగి ఉన్నా, 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం కలిగినా, ఆదాయపు పన్ను పరిధిలోనికి వచ్చినా తదితర కారణాలు కలిగిన వారికి నోటీసులు ఇవ్వడం జరుగుతుందని, వారి నుండి సహేతుకమైన వివరణ అందించిన వారి దరఖాస్తులను పరిశీలించి అర్హత కలిగి ఉంటే పెన్షన్‌ను కొనసాగిస్తామన్నారు. నోటీసు ఇచ్చినంత మాత్రాన పెన్షన్ తొలగించినట్లు కాదని, జిల్లాలో ప్రస్తుతం 5 వేల మందికి పైగా నోటీసులు ఇవ్వగా, వారిలో కేవలం 1400 మందిని మాత్రమే అనర్హులుగా గుర్తించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం 20 ఎకరాలు ఉన్న వారికి సైతం పెన్షన్లు అందించి అవకతవకలకు పాల్పడ్డారని, ప్రస్తుత ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించడమే లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి జిల్లా పరిషత్ బడ్జెట్ రూ.139.31 కోట్లుగా సవరించామని, వ్యయం రూ.135.91 కోట్ల రూపాయలు కాగా, క్లోజింగ్ బ్యాలెన్స్ రూ.3.45 కోట్లు అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి మొత్తం బడ్జెట్ అంచనా రూ.48.45 కోట్ల కాగా, వ్యయం రూ.47.04 కోట్లు చెప్పారు. అనంతరం సమావేశంలో విద్య, సాంఘిక సంక్షేమం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయం, ధాన్యం కొనుగోలు, సాంఘిక సంక్షేమం, తదితర శాఖల కార్యక్రమాలను సమీక్షించారు. సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.రవికుమార్, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాసరావు, డీఆర్‌డీఏ పీడీ విజయరాజు, వ్యవసాయ శాఖ జేడీ వై.రామకృష్ణ, గృహ నిర్మాణ శాఖ పీడీ వేణుగోపాల్, విద్యా శాఖ జేడీ మధుసూదనరావు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

భార్యాబిడ్డల అదృశ్యంపై కేసు నమోదు

తాడేపల్లిగూడెం రూరల్: తన భార్య, బిడ్డలు కనిపించడం లేదంటూ అందిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్టు రూరల్ ఏఎస్సై బులిస్వామి చెప్పారు. శనివారం ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నవాబుపాలెంలో గంట్రోతు కాశీవిశ్వనాథం, శాంతకుమారి భార్యాభర్తలు. వీరికి ఐదు, నాలుగేళ్ల గంట్రోతు విక్రమాదిత్య, నిత్య తులసి ఉన్నారు. కాశీవిశ్వనాథం ఇనుప వ్యాపారం చేస్తుంటాడు. ఈ క్రమంలో కాశీవిశ్వనాథం వ్యాపారం నిమిత్తం ఒంగోలు వెళ్లాడు. శనివారం తెల్లవారుజామున 4.30 గంటల నుంచి శాంతకుమారి, ఇద్దరు బిడ్డలు కనిపించడం లేదని ఫోన్ ద్వారా కాశీవిశ్వనాథంకు సమాచారం అందింది. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో గాలించినా ఆచూకీ కానరాకపోవడంతో శనివారం రూరల్ పోలీసులను ఆశ్రయించారు. కాశీవిశ్వనాథం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు రూరల్ ఏఎస్సై తెలిపారు.